

లక్ష్మణచాంద : మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేవైఎం అధ్యక్షుడు రవికుమార్



మామడ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి



సోన్ : అక్కాపూర్‌లో దివ్యారెడ్డి ప్రచారానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన గ్రామస్తులు

# బీఆర్ఎస్‌నే గెలిపించాలి

- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- బీజేపీ కార్యకర్తలు భారీగా బీఆర్ఎస్‌లో చేరిక
- నిర్మల్‌లో ఇంటింటా ప్రచారం

సారంగాపూర్, నవంబర్ 13 : కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే రాష్ట్రం ఆధోగతి పాలవుతుందని, ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్‌కే ఓటేసి తనను గెలిపించాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్కొన్నారు. సోమవారం స్వర్ణకు చెందిన 50, ధనికి చెందిన 80, మల్లక్‌చించోలికి చెందిన 15 మంది మొత్తం 145 మంది బీజేపీ కార్యకర్తలు మంత్రి నివాసం వద్ద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి పేద ప్రజల కోసం గొప్పగా మ్యానిఫెస్టో రూపొందించారని, ఈ మ్యానిఫెస్టో పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొత్తపెల్లి మాధవరావు, డీసీసీబీ డైరెక్టర్ అయిర నారాయణరెడ్డి, రైతుబంధు సమితి మండల కో–ఆర్డినేటర్ ఇప్పమధూకర్‌రెడ్డి, ఎంపీటీసీ భోజారెడ్డి, నాయకులు కొత్తింటి మల్లేశ్, ఉట్ల రాజేశ్వర్, పోతారెడ్డి, సృజన్, ప్రవీణ్, సురేశ్, అంజయ్య, రాజు, కల్యాణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్(జీ) : ప్రచారం చేస్తున్న నాయకులు

**బీజేపీకి కులం మతం తప్ప వేరేది లేదు**


నిర్మల్ అర్బన్, నవంబర్ 13 : బీజేపీకి కులం మతం తప్ప దేశాన్ని అభివృద్ధి చేసే ఊసేలేదని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నిర్మల్‌లోని గాజుల్‌పేట్, పంచశీల్ కళాశాల ఏరియా, ప్రియదర్శినినగర్, న్యూ బస్టాండ్, బర్కత్‌పుర, శరద్ మహల్, కళానగర్, జోహ్రానగర్, కురన్న పేట్ కాలనీలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంద్రకరణ్ రెడ్డికి మహిళలు మంగళహారతులలో ఘన స్వాగతం పలికారు. బొట్టుపెట్టి కాలనీల్లోకి ఆహ్వానిం చారు. వార్డుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమి లేదని మండిపడ్డారు. బీజేపీ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో కులాలు, మతాల మధ్య చిచ్చులు పెడుతూ ఓట్ల కోసం రాజకీయం చేస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, ఎఫ్‌ఏసీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్లా, నాయకులు పాకాల రాంచందర్ పాల్గొన్నారు.

**కిడ్డీ బ్యాంకు అందజేత**

నిర్మల్‌లో గాజుల్‌పేట్‌లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి చిన్నారులు దాచుకున్న కిడ్డీ బ్యాంకును అందించారు. ఎన్నికల ఖర్చులకు వినియోగించాలని కోరుతూ మహ్మద్ ఉజీర్, మహ్మద్ సాజ్, జోహ మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి అభినందించారు.

**బీఆర్ఎస్‌లో చేరిన బీజేవైఎం అధ్యక్షుడు**

లక్ష్మణచాంద, నవంబర్ 13 : బీజేవైఎం మండల అధ్యక్షుడు పుట్టి రవికుమార్ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీజేవైఎం మండల అధ్యక్షునితోపాటు మరో 20 మంది బాజాపా పార్టీకి చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే వారితో పాటు మరో 20 మంది ఎస్టీ కమ్యూనిటీకి చెందిన వారు పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నం పలికారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీ నర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి, నాయకులు కొండ్ర నరేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటువేసి మూడోసారి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రఘు నందన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, నర్సాపూర్ ఎంపీటీసీ గుజ్జారి గణేశ్ పాల్గొన్నారు.



సారంగాపూర్ : బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలకు కండువా కప్పుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**పరిమండల్‌లో..**

మామడ, నవంబర్ 13 : మండలంలోని పరిమండల్ గ్రామానికి చెందిన 50 వంజరి కులస్తులు బీఆర్ఎస్‌లో చేరారు. డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే జైరాంతండా, జగ దాంబ తండా, కిషన్‌రావుపేట్ గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ జాదవ్ జ్యోతి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ గంగారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్‌రావు, నాయకులు రేఖానాయక్, రాం దాస్, కైలాస్, మహేందర్, సతీశ్, రమేశ్ పాల్గొన్నారు.

**సోన్‌లో..**

సోన్, నవంబర్ 13 : సోన్, నిర్మల్ మండలాల్లోని న్యూవెల్మల్, ముఠాపూర్, అక్కాపూర్ గ్రామాల్లో మంత్రి అల్లోల కోడలు దివ్యారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేస్తూ నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సోన్ బీఆర్ఎస్ మండల కన్వీనర్ మోహినొద్దీన్, గ్రామ సర్పంచ్‌లతో పాటు, అల్లోల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే నిర్మల్ మండలం వెంగ్వాపేట్, లంగ్డాపూర్, తల్వేద, చిట్యాల్ గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వీ సత్యనారాయణగౌడ్ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. నాయకులతో ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

**నర్సాపూర్(జీ)లో..**

నర్సాపూర్(జీ), నవంబర్ 13 : మండలంలోని టెంబుర్ణి గ్రామంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ ప్రచారం నిర్వహించారు. అనుముల భాస్కర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అయిటి గంగారాం కే వెంకటేశ్, ఆర్ వెంకటేశ్, భోజన్న మల్లేశ్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, మురళీగౌడ్, తదితరులు పాల్గొన్నారు. కుస్లీ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సుద్దాల శ్రీకాంత్, తరుణ్ ,నితిన్,అరవింద్,వినోద్ బీఆర్ఎస్‌లోకి చేరారు.

# సార్ వెంటే మేమంతా..

నిర్మల్ అర్బన్, నవంబర్ 13 : నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికే తమ సంపూర్ణ మద్దతు అని, మరోసారి గెలిపించుకుంటామని గాజుల్‌పేట్ వార్డు సభ్యులు, మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మంత్రి ఇం ద్రకరణ్ రెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆ తీర్మాన కాపీని మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డికి అందజేశారు.



మంత్రిని సన్మానిస్తున్న ధర్మాజీ శ్రీనివాస్, నాయకులు

**కష్టపడి పని చేస్తాం**

నిర్మల్ టౌన్, నవంబర్ 13 : ఎన్నికల్లో మిమల్ని గెలిపించుకునేందుకు మేమంతా కష్టపడి పని చేస్తామని నిర్మల్ అర్బన్ రైతు సమితి అధ్యక్షుడు ధర్మాజీ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఇంద్రనగర్, బోయవాడలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రచారం చేశారు. వృద్ధులు, యువకులు మంత్రి అల్లోలకు మద్దతుగా నినాదాలు చేస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించు కుంటామని శ్రీనివాస్ తెలిపారు. జిల్లా గ్రంథా లయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, ఎఫ్‌ఏసీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, నర్సయ్య పాల్గొన్నారు.

## నాలుగు నామినేషన్లు తిరస్కరణ

నిర్మల్ టౌన్, నవంబర్ 13 : నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సోమవారం ముగిసింది. నిర్మల్ అసెంబ్లీ స్థానానికి 18 మంది 34 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధి కారి, ఆర్డీవో రత్నకల్యాణి ఆధ్వర్యంలో నామి నేషన్ల పరిశీలన నిర్వహించారు. ఈ పరిశీలనకు రాజకీయ పార్టీల మద్దతుదారులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు వచ్చారు. ఉదయం 11 నుంచి 3 గంటల వరకు నామినేషన్లను పరిశీలించారు. నాలుగు నామినేషన్లను తిరస్కరించి నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో తెలిపారు. ఇందులో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మర్రి పెద్ద బాలరాజు, సిద్దార్థ వర్మ, కాంగ్రె స్ డమ్మి అభ్యర్థి కే మాధురిరావు, ఆమ్‌ఆద్మీ పార్టీ అభ్యర్థి సయ్యద్ హైదర్ నామినేషన్లను తిరస్క రించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నెల 15న నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, ఆ తర్వాత అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.

# నిర్భయంగా ఫిర్యాదు చేయండి

నిర్మల్ టౌన్, నవంబర్ 13 : ఎన్నికల నియామవళి నిబంధనల ఉల్లంఘనపై నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. నిర్మల్, ముథోల్ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్ రంజన్‌కుమార్ విక్రమ్ అందుబాటులో ఉంటారని, ఖానాపూర్‌కు గోపాలకృష్ణ అందుబాటులో ఉంటారని తెలిపారు. నిర్మల్, ముథోల్ ఫిర్యాదులను 9381423320, ఖానాపూర్ ఫిర్యాదులను 7386784365లో సంప్రదించాలని కోరారు. నిర్మల్‌లోని వివిధ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ బూత్‌లో ఓటర్ల కోసం కల్పిస్తున్న సౌకర్యాలపై స్థానిక అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట స్థానిక రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

**కొత్త ఓటర్లకు అవగాహన కల్పించాలి**

సారంగాపూర్, నవంబర్ 13 : ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొత్త ఓటర్లకు అవగాహన కల్పించాలని నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. సోమవారం మండలంలోని చించోలి(బీ), జామ్ గ్రామాల్లో ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు వచ్చే సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఎంపీడీవో సరోజ, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీవో తిరుపతిరెడ్డి, ఏవో రాజశేఖర్‌రెడ్డి, ఏఎస్వో శ్రీరామ్, కార్యదర్శులు పన్నెల శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రం పరిశీలన**

మామడ, నవంబర్ 13 : మండలంలోని కొరిటికల్ పోలింగ్ కేంద్రాన్ని సోమవారం జడ్పీ సీఈవో సుధీర్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో నీటి వసతి, ర్యాంపు, గ్రిల్స్, మరుగుదొడ్లను పరిశీలించారు.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. ఎంపీడీవో రమేశ్ సురేశ్ పాల్గొన్నారు.